శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సీఎం నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు వైద్యం, జూన్ 3, ప్రభాతవార్త** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వెలగపూడి సచివాలయంలోని సీఎం కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పలు అంశాలను సిఎం చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లారు. అందులో ముఖ్యంగా సర్వేపల్లిలోని పలు కీలక ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు వివిధ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సిఎం చంద్రబాబు నాయుడును కోరి వినతి పత్రం అందజేశారు.

## ఆటో బోల్తా - ఒకరు మృతి

**సంగం జూన్ 3 ప్రభాతవార్త** సంగం మండలం గాంధీజనసంఘం సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఒకరు మృతి చెందగా, మరొకరికి స్వల్పగాయాలు అయ్యాయి. వెంటనే వారిని స్థానిక వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలాన్ని సిఐ శ్రీనివాసరెడ్డి ,ఎస్ఐ బోజ్యానాయక్ పరిశీలించారు. మృతదేహాన్ని పంచనామాకు తరలించారు.మృతుడు గూడూరు మండలం అయ్యవారిపాళెంకి చెందిన కె రాము (44)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.



# వైసిపి పాలన సర్వం స్కాములే

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జూన్ 3 ప్రభాతవార్త** వైసిపి పాలనలో ఇండ్ల స్థలాలకోసం కొన్న భూములలో స్కాంలు.., ఇండ్ల నిర్మాణంలో స్కాంలు.. వైసిపి పాలన సర్వం స్కాముల మయమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలో 2 కోట్లతో సిపి రోడ్డు శంకుస్థాపన, "ఐలవ్‌యు బుచ్చిరెడ్డిపాళెం లైటింగ్ సిస్టం ఆవిష్కరణ" శేషాద్రినగర్‌లో 50 లక్షలతో నేర్మించిన సిసి డ్రైయిన్లను నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతు కూటమి ప్రభుత్వం 24 నెలలో అద్భుతాలు సాధించిందని ఆమె తెలిపారు. 9 నెలల్లో మెగా డిఎస్‌సి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం జాబ్ క్యాలెండకర్ల పేరుతో మోసం చేసిందని విమర్శించారు. కోవూరు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో అభివృద్ధి జరిగిందని ఆమె తెలిపారు. వైసిపి నాయకులు వెన్నుపోటు కార్యక్రమాలు చేసేముందు ఇక్కడ జరిగిన అభివృద్ధిని కళ్ళారా చూడాలని ఆమె ఎద్దెవ చేశారు. 20 సంవత్సరాలుగా వేయని రోడ్డును కూటమి ప్రభుత్వం హయాంలో వేయడం జరిగిందని అన్నారు. పిపోర్ పథకం ద్వారా అనేక బంగారు కుటుంబాలను దత్తత దీసుకొని అభివృద్ధి చేశామనిఆమె తెలిప్పారు. రాష్ట్ర ఐటి శాఖా మంత్రి నారాలోకేష్ చొరవతో ప్రభుత్వం వచ్చిన 24నెలల్లో రాష్టానికి 23లక్షల కోట్లు పెట్టుబడలు వచ్చాయని అన్నారు.

**మహానాడు విజయోత్సవ సభలో నేతలకు అభినందనలు** మహానాడు విజయోత్సవ సభలో నాయకులందరిని ఎమ్మెల్యే అభినందించారు. ఇదే ఉత్సహంతో స్థానిక సంస్థల ఎన్నికలలో రెట్టించిన ఉత్సాహంతో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, పార్లమెంటరీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, దొడ్ల కోదంరామిరెడ్డి టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జొన్నవాడ దేవస్థానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, వైస్ ఛైర్మన్ పఠాన్ నస్రీన్, వైస్ ఛైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, దొడ్ల కోదండరామిరెడ్డి, నెల్లూరు దయాకర్ రెడ్డి సీనియర్ నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి వింజంరామా నాయుడు, నీటి సంఘం అద్యక్షులు బత్తల హరికృష్ణా, తాళ్ళ నరసింహ స్వామి, కౌన్సిలర్లు శ్రీదేవి,రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీ కాంతమ్మ 4 వవార్డు నాయకులు మహేంద్రరెడ్డి, మైనార్టీనాయకులు షేక్.ఫర్వేనా, షబ్బీర్, పఠాన్ మహబూభాషా,రేబాల నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కిషోర్, కౌన్సి లర్‌బెల్లంమల్లా రెడ్డి, కౌన్సిలర్ కోటంరెడ్డిలలితారెడ్డి, రేబాల నాయకులు బి,మురళీకృష్ణా,దశరద్,పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.





# కూరగాయాల మార్కెట్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి, జూన్ 3, ప్రభాతవార్త :** దాతల సహకారంతో కూరగాయాల మార్కెట్‌ను ఏర్పాటు చేసుకున్నాం. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి వాటిని పరిష్కరించుకుందాం అని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కూరగాయాల మార్కెట్ వ్యాపారస్తులకు నచ్చచెప్పారు. బుధవారం కూరగాయాల మార్కెట్‌ను పరిశీలించిన సందర్భంగా ఆమె వ్యాపారస్తులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఒక్కరూం కూడా కిటికిలు లేవు.. అసలు గాలి ఆడడం లేదు.. కొద్ది మందికి మాత్రమే వ్యాపారాలు జరుగుతున్నాయి మిగిలిన వారికి జరగడం లేదు.. గతంలో మార్కెట్‌లోకి రాకముందే బాగున్నింది అని ఎమ్మెల్యే ముందు కూరగాయాలు అమ్ముకునే మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని వారికి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, కమీషనర్ చిన్నబాబు, జొన్నవాడ దేవస్థానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, సీనియర్ నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి వింజంరామా నాయుడు, నీటి సంఘం అద్యక్షులు బత్తల హరికృష్ణా, కౌన్సిలర్ బెల్లం మల్లారెడ్డి, పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం

## జూన్ 4 నుంచి 12 వరకు వైకాపా ఆధ్వర్యంలో నిరసనలు

### కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, జూన్ 3 ప్రభాతవార్త :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మోసం చేసిందని వైసిపి కావలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కావలిలోని తన నివాసంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమసంయలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలు, ఎటుపోయాయో ప్రభుత్వం సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, కూటమి పాలన కేవలం మాటలకే పరిమితమైందని ధ్వజమెత్తారు. కూటమి ఎమ్మెల్యే వచ్చాక కావలిలో జరిగిన అభివృద్ధి ఏంటంటే టీచర్స్ కాలనీ ఎదురుగా పుల్లారెడ్డి నగరవద్ద బోర్లు ఏర్పాటు చేయడమేనని ఎద్దేవా చేశారు. వైసిపి హయాంలో తీసుకువచ్చిన పనులే నేడు కూటమి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. దుత్తలూరు రోడ్డు, కావలి బ్రిడ్జి నుండి మద్దూరు పాడు వరకు హైవేలో భాగమేనని అన్నారు. కావలి నియోజకవర్గంలో ఎక్కడా చట్టబద్ధమైన పనులు జరగడం లేదని నియోజకవర్గమంతా గ్రావెల్, సాండ్ మాఫియా విచ్చలవిడిగా సాగుతోందని ఆరోపించారు. అక్రమ లేవేటుల నిర్మిస్తూ వాటికి యదేచ్ఛగా టిప్పర్ల ద్వారా గ్రావెల్ తరలిస్తున్నారని మండిపడ్డారు. పేదలకు చెందాల్సిన రేషన్‌బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నా పట్టించుకునేవారే లేరన్నారు. కావలి ప్రాంత అభివృద్ధికి ఎంత కీలకమైన దగదర్తి ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. వైకాపా హాయంలో విమానాశ్రయం కోసం భూసేకరణపూర్తి చేసి పనులను వేగవంతం చేశామని కానీ ఈ రెండేళ్ళలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టును పక్కనబెటిట ఉత్తర ప్రగల్బాలు పలుకుతున్నారని తక్షణమే ఎయిర్‌పోర్ట్ పనులను పున:ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మనికి రావాల్సిన సోమశిల కాలువ నీరు కూడా తీసుకురావడం లేదని రైతులకు రెండో పంటకు కూడా నీరు అందించేందుకు వీలుందని తెలిపారు. వైసిపి హయాంలో కాలువలకు ఆనాడు మేము తలపెట్టిన పనులే జరిగాయి తప్ప కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు ఏమి చేపట్టలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై వైకాపా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనీఎల 4నుండి 12వరకు విస్తృత నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా జూన్ 4న మండల కేంద్రాలలో, 8, 9తేదీల్లో నియోజకవర్గ స్థాయి సదస్సులు, 12వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా భారీ నిరసనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నిరసన కార్యక్రమాలకు సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ, అబివృద్ధి అర్హులందరికి అందేలా పర్యవేక్షించడమే పల్లె వీక్షణ

- పల్లె వీక్షణ అర్జీలను 30రోజులలో పరిష్కరిస్తాం - భూ అక్రమణలకు పాలుపడితే ఉపేక్షించం
- ఫేక్ డాక్‌మెంట్లు సృష్టిస్తే జైలుకే - జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల





**కలువాయి జూన్ 3 ప్రభాతవార్త** ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను నూటికి నూరుశాతం సమర్దవంతంగా అమలు చేస్తు అందరికి అందేలా పర్యవేక్షించడమే పల్లె వీక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్లా పేర్కొన్నారు. కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో శుక్రవారం వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణాతో కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్లా పల్లె వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కురుగొండ్లతో కలిసి కలెక్టర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.కుల్లూరు పంచాయితీ పరిధిలోని రాజుపాళెం, వద్ద ఉపాధీ హామి పనులను ప్రత్యేక్షంగా పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. సమీపంలో ఉన్న మామిడి తోటను పరిశీలించి రైతులతో మాట్లాడారు.కుల్లూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్దులతో మమేకమై వారి అభ్యసన సామర్ద్యాలను తెలుసుకున్నారు. అదే విధంగా మంచి నీటిని పరిశీలించారు.విలేజి హెల్త్ క్లీనిక్‌ను కలెక్టర్ ఎమ్మెల్యే పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు రక్త పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్ ,ఎమ్మెల్యే గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి పలు అర్జీలను స్వీకరించారు. అందిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంబందిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గ్రామస్తులు తెలిపిన ప్రతి సమస్యను క్షుణ్ణంగా ఆలకించి సమస్యలు పరిష్కారానికి హామి ఇచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో హిమాన్ష శుక్లా మాట్లాడుతు జిల్లాలో వినూత్నంగా నిర్వహిస్తున్న పల్లె వీక్షణ కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలలో 30 రోజులలో పరిష్కరించేలా చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామంలో రైతులు ప్రధానం రెవిన్యూ,భూ సమస్యలు అధికంగా ఉన్నాయని దొంగ పట్టాలు సృష్టించడం,ఎస్‌సి ఎస్‌టిల భూములను ఆక్రమించడం రీ సర్వే సమస్యలపై ఎక్కువగా ప్రజలు అర్జీలు అందించారని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో వచ్చిన అర్జీలను ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తామని తెలిపారు.ప్రధానంగా ఈకార్యక్రమంలో వచ్చిన భూ సమస్య ను పరిష్కరిస్తామని తెలిపారు.భూ ఆక్రమణలకు పాలుపడిన దొంగపట్టాలు సృష్టించి నిజమైన లబ్దిదారులను మోసం చేసిన అటువంటి వారిపై కేసులు పెట్టి కటినంగా శిక్షిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. కుల్లూరు పంచాయితీ పరిధిలో గత రెండు సంవత్సరాలలో 6.80 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామని జిల్లా కలక్టర్ వినూత్న ఆలోచనతో పల్లె వీక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. కలువాయి మండలంలో పదో తరగతి పలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు కలెక్టర్ ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రశాంసా పత్రాలు అందజేశారు.పలువురు బాదితులకు సిఎం రిలీఫ్ పండ్ చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో డిఎస్‌ఓ మహబూబాషా, ఆర్‌డిఓ పావీన జడ్‌పిసిఇఓ శ్రీదర్‌రెడ్డి,డిపిఓ వసుమతి,డిఆర్‌డిఎ పిడి నాగరాజ కుమార్,ఐసిడిఎస్ పిడి హేనాసుజన్, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిఎంఅండ్‌హెచ్ఓ సుజాత, ఇరిగేషన్, విద్యుత్ శాఖ ఎస్ఇలు, దేష్‌నాయక్, రాఘవేంద్రన్, టిడిపి పార్టీ మండల కన్వీనర్ చల్లా రఘురామరెడ్డి, స్థానిక నాయకులు, అధికారులు పాల్గోన్నారు.



## దేవాంగ సంక్షేమ సంఘం ద్వారా ఆర్థిక సహాయం



**మనుబోలు జూన్ 3 ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలు దేవాంగుల వీధిలో కటికాల సుబ్రహ్మణ్యం ఇటీవల మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. ఈ క్రమంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం తరపున సుబ్రమణ్యం 5 వేలు ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. తమ సంఘం తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇందు భాగంగా ఆ కుటుంబానికి చేయూత నివ్వడం జరిగిందని జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈకార్యనరకమంలో సభ్యులు కన్నా సుబ్రహ్మణ్యం, యారాశి శివమ్మ,కల్లూరు శ్రీహరి,కర్ణా వెంకటేశ్వర్లు, కట్టికాల శ్రీహరి, శివమ్మ తదితరులు పాల్గోన్నారు.

## నష్టపోయిన ప్రతి డిఎస్సీ అభ్యర్థికి న్యాయం జరిగేలా చేస్తాం



**నెల్లూరు,జూన్3 ప్రభాతవార్త-విద్య** కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డిఎస్సీలో నష్టపోయిన అర్హత సాధించిన ప్రతి అభ్యర్థికి తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం జరిగేలా చేస్తామని తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి అధ్యక్షతన బాధితులతో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారని, రానున్న రోజుల్లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నేడు అర్హత సాధించినా, కూడా ఉద్యోగాలకు నోచుకోని అభ్యర్దులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓవెల్ ర్యాంకర్లను అభినందించిన : ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు,జూన్3 ప్రభాతవార్త-విద్య** ఇటీవల విడుదలైన ఐఐటి, జేఇఇ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాల్లో ఉత్తర ర్యాంకులు సాధించిన ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్దులు ఎన్.ధనుంజయరెడ్డి 273 వ ర్యాంకు, కే.జోయల్ సుభాష్ 659, కేవికే.సిద్దార్థ 687, వి.ధనుష్ 882, టి.సభిత సారోస్ ఏంజల్ 1063, డేవిడ్‌రాయల్ 2535, జి.ప్రణయ్ 2592, వై.సాయి సాత్విక్ 2655, సిహెచ్.రిషిక్ 3107, ఎమ్.మహిన్ 3390,వి.సాయి శంకరానంద్ 3440, ఓం.ప్రకాష్‌రెడ్డి 3583, శశాంక్‌చౌదరి 3893, కే.ఎల్ సాయి గౌతమ్3975, ఆర్.తేజిత 4303, దేవీప్రియ 4774, సిహెచ్.వర్ధన్‌రెడ్డి 5641, కే.నరసింహచాణక్య 6206 లను సోమవారం స్థానిక కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జాతీయస్థాయిలో జరిగే పరీక్షల్లో ఓవెల్ విద్యార్దులు 22 మంది అడ్వాన్స్‌డ్ లో అర్హత సాధించటం గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో వీరు మరిన్ని విజయాలు సాధించాలని ఆయన కోరారు. విద్యాసంస్థల ఛైర్మన్ రంగిశెట్టి వేణు మాట్లాడుతు తమ విద్యార్దులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించటం సంతోషంగా ఉందన్నారు.తమ విద్యార్దులను అభినందించేదుకు అపజయం ఎగురగి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇక్కడికి విచ్చేయటం మిక్కిలి సంతోషంగా ఉందని కొనియాడారు. అత్యల్ప ఫీజులతో ఉన్నత ఫలితాలు సాధించటం తమ ప్రత్యేకత అతితెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిఈఓ ఆర్.ప్రమీల, జిఎం.మహదేవయ్య, ఇడి బాలు, ఏజిఎం అఖిల్, షేక్.ఆయుబ్, సిబ్బంది సుధీర్, పి.రాము, రాఘురామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకుడు కోమటిగుంట్ల శివని పరామర్శించిన మేకపాటి శాంతి కుమారి

- రూ. 2 లక్షలు ఆర్థిక సాయం





**నెల్లూరు వైద్యం, జూన్ 3, ప్రభాతవార్త** ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలంలో ఉన్న పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకుడు కోమటిగుంట్ల శివని నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె కోమటిగుంట్ల శివకు చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయంను చెక్కు అందజేశారు. ఉదయగిరి నియోజకవర్గం, వరికుంటపాడు మండలం, పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోమటిగుంట్ల శివ కందుకూరులో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతూ ఆంధ్ర విద్యార్థి సంఘం ఒంగోలు జిల్లా అధ్యక్షులుగా పని చేస్తున్నారు.శనివారం జరిగిన కత్తి దాడిలో తీవ్ర గాయాలకు గురై ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆమె శివని పరామర్శించి, వారి కుటుంబానికి ధైర్యం చెప్పి 2 లక్షలు రూపాయలు చెక్కు అందజేసి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లవరపు అశోక్ రెడ్డి, ఒంగోలు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, విద్యార్థి నాయకులు మోహన్, నాయబ్, బాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి అధ్యక్ష ఎన్నిక ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

### సిఐ కిషోర్‌బాబు



**కోట, జూన్ 3 ప్రభాతవార్త** నేడు కోట మండలాధ్యక్ష ఎన్నిక ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని గూడూరు రూరల్ సిఐ కిషోర్ బాబు కోరారు. ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ ఎన్నికకు తెదేపా, వైకాపా ఎంపిటిసీల మాత్రమే స్ధానిక మండల పరిషత్ కార్యాలయాలంలో లోపాలకి రావాలని ఇంకా ఎవరు ఇతర బయట వ్యక్తులు రాకూడదన్నారు. మండల ప్రజలు కూడా ప్రభుత్వ కార్యాలయాల్లోకి వివిధ పనులపై వచ్చే వారు మధ్యాహ్నం తరువాత రావాలని ఆయన సూచించారు. మండల పరిషత్ ప్రాంగణంత 144 సెక్షన్ అములు ఉంటుందన్నారు. ఎవరైనా బయట వ్యక్తులు వచ్చి చట్ట విరుద్దంగా వ్యహరిస్తే అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతందని సి.ఐ కిషోర్‌బాబు హెచ్చరించారు. ఆయన వెంట ఎస్.ఐ. పవన్ కుమార్ ఉన్నారు.

## పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** జలజీవన్ మిషన్ పథకం కింద చేపడుతున్న పనులు మరింత వేగవంతం అయ్యేలా పనులు పొందిన కాంట్రాక్టర్లు తగు చొరవ తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధి లోని కోనేటికయ్యలులో జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆయన వెంట ఏఈ జగదీష్ , తదితరులు ఉన్నారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన పెంచుకోవాలి



(**కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్‌పై మరింత అవగాహన పెంచుకోవాలని లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో బుధవారం కమ్యూనికేషన్ స్కిల్స్‌పై జి. కిషోర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

## తిమ్మాయిపాలెంలో అంగన్‌వాడీ పిలుస్తోంది



**చేజర్ల, జూన్ 3, ప్రభాతవార్త** చేజర్ల మండలం తిమ్మాయిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు సంపూర్ణ అభివృద్ధి చెందాలంటే అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను చదివించాలని అంగన్‌వాడీ పిలుస్తోంది అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3నుండి 6 సంవత్సరాల పిల్లల నమోదును పెంచుట కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని కూడా అంగన్‌వాడీ కేంద్రానికి హాజరయ్యేలా తల్లులకు అవగాహన కల్పించటం జరిగిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రాథమిక విద్య ఆట పాటల ద్వారా విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి కాలువలో యువకుడి గల్లంతు



**దగదర్తి, జూన్ 3, ప్రభాతవార్త** స్నేహితులతో ఈతకు వెళ్లిన యువకుడు గల్లంతైన సంఘటన మండల పరిధిలోని చెన్నూరు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కావలికి చెందిన బొద్దు కార్తీక్(32) దగదర్తి గ్రామంలోని చిన్నమ్మ ఇంటికి సరదాగా గడపటానికి వచ్చాడు. బుధవారం సాయంత్రం మరో ఇద్దరి స్నేహితులతో కలిసి కావలికాలువలో ఈతకు వెళ్లారు. కార్తీక్ కాలువలో దిగి ఈత కొట్టే సమయంలో కాలువ ప్రవాహానికి గల్లంతయ్యాడని తెలుసుకున్న ఇద్దరు స్నేహితులు వారి బంధువులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ శివశంకర్, ఎస్సై మహేంద్ర సిబ్బందితో కలిసి కార్తీక్ కోసం కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. చీకటి పడటంతో కాలువ ప్రవాహం ఎక్కువ ఉండడంతో పై నుంచి నీరు రాకుండా నీటిని ఆపివేశారని గాలింపు చర్యలు నిలిపివేశారు. ప్రవాహం ఆగిన తర్వాత ఉదయాన్నే గాలింపు చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు. కార్తీక్‌కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారని బంధువులు తెలిపారు.

## ఉలవపాళ్లలో దళితుల స్మశాన భూమి ఆక్రమణకు యత్నం

### - అధికారుల జోక్యంతో చర్చలు



**దగదర్తి, జూన్ 3, ప్రభాతవార్త** దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న దళితుల స్మశాన భూమిని ఆక్రమించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులతో స్మశాన భూమిని స్వాధీనం చేసుకునేందుకు పక్కనే ఉన్న భూమిని కొనుగోలు చేసిన వ్యక్తితో కలిసి ప్రయత్నించడంతో దళితులు తీవ్రంగా వ్యతిరేకించారు. స్మశాన భూమికి సంబంధించి సర్వే నిర్వహించేందుకు వచ్చిన రెవెన్యూ అధికారులను దళితులు అడ్డుకోవడంతో విషయం అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లాజరస్, సీఐ శివశంకర్, ఎస్సై మహేంద్ర ఆధ్వర్యంలో ఇరు వర్గాలతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్బంగా దళితులు మాట్లాడుతూ తమ స్మశాన భూమిని ఆక్రమించేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా సహించబోమని స్పష్టం చేశారు. సర్వే నంబర్ 53లో సుమారు 3 ఎకరాల 64 సెంట్ల భూమి స్మశానికి కేటాయించబడిందని, ఆ భూమి జోలికి వస్తే ఊరుకునేది లేదని తెలిపారు. ఇటీవల ఓ వ్యక్తి గ్రామానికి చెందిన కొంత మందితో కలిసి ఆక్రమిస్తుంటే అడ్డుకున్నామన్నారు. స్మశాన భూమిని రక్షించుకునేందుకు తామంతా కలిసి భూమి చుట్టూ హద్దురాళ్ళు వేసుకొని కంచె వేసుకున్నామని అధికారులకు తెలిపారు. తమ స్మశాన భూమిని రక్షించకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా, ప్రభుత్వ రికార్డుల ప్రకారం 3ఎకరాల 55 సెంట్ల భూమి స్మశానంగా నమోదై ఉందని వెల్లడించారు. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం రెవెన్యూ, పోలీసు అధికారులు త్వరలోనే అధికారిక సర్వే నిర్వహించి రికార్డుల ప్రకారం భూమి హద్దులను నిర్ధారించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో తాత్కాలికంగా ఉద్రిక్తతలు సర్దుమణిగాయి.

## పేదలకు సేవ చేయడమే సిఆర్ ఫౌండేషన్ లక్ష్యం

### చావా వాసుదేవ రావు దాతృత్వం అభినందనీయం

### - సిఆర్ ఫౌండేషన్‌కు ఎకరా వితరణ

### - సి.ఆర్.ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కె.నారాయణ, సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు



**చిల్లకూరు, జూన్ 3, ప్రభాతవార్త** మండల పరిధిలోని పారిచేర్లవారిపాలెంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త చావా వాసుదేవరావుకి చెందిన ఎకరా భూమిని బుధవారం గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సి.ఆర్ ఫౌండేషన్‌కు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్బంగా సిఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కె.నారాయణ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పైగా ప్రారంభించబడిన సిఆర్ ఫౌండేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలియజేశారు. హైదరాబాదులో ఉన్న ఓల్డ్ ఏజ్ హోమ్ దేశంలోనే అత్యంత పేరు ప్రతిష్టలు సంపాదించి 150 మంది సీనియర్ సిటిజనులకు నిర్ణయంగా ఉందన్నారు. సిఆర్ ఫౌండేషన్ తరపున ఒక మహిళ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ , సిఆర్ పాలి క్లినిక్, ఎన్ఆర్ఆర్ రీసెర్చ్ సెంటర్, విశాలమైన గ్రంథాలయం, తదుపరి కార్యకలాపాలు విజయవంతంగా నడుస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గుంటూరులో నాలుగు ఎకరాల్లో విస్తీర్ణంలో సిఆర్ ఫౌండేషన్ పేరుతో ఓల్డ్ ఏజ్ హోమ్, ఆర్ఫన్స్ చిల్డ్రన్ హోం నిర్మించబోతున్నట్లు తెలిపారు. కడపలో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన హోమ్‌ని వచ్చే నెల నుంచి ప్రారంభించడం జరుగుతోంది. ఈ సందర్భంగా గూడూరులో చావా వాసుదేవరావు దాతృత్వంలో వాళ్ల సతీమణి, కుమారుడు చావాహర్షవర్ధన్ పేరుతో సిఆర్ ఫౌండేషన్ కనుబొందంగా ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కే. నారాయణ, ముప్పాళ్ళ నాగేశ్వరరావు వాసుదేవరావు వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు, బికేఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్, చావా వాసుదేవ రావు కుమారుడు చావా హర్షవర్ధన్, అమరావతి హాస్పిటల్ అధినేతలు డాక్టర్ రమణయ్య, డాక్టర్ నిర్మల, సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి. శశికుమార్, నగర కన్వీనర్ సునీల్ పాల్గొన్నారు.

## మాజీ సిఎం జగన్‌ని కలిసిన సీతారామపురం నేతలు



**సీతారామపురం జూన్ 3 ప్రభాతవార్త** వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో సీతారామపురం మండల మాజీ జడ్‌పిటిసి జిల్లా వైసిపి సీనియర్‌నాయకులు దుగ్గిరెడ్డి గురువారెడ్డి సీతారామపురం బిట్-1 ఎంపిటిసి పిసి అల్లూరు రాజులు మర్యాదపూర్వకంగా కలిశారు. దుగ్గిరెడ్డి గురావరెడ్డిని అల్లూరు రాజులను మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆప్యాయంగా పలంరించిశాలువా కప్పారు. నెల్లూరు జిల్లా రాజకీయాలపై చర్చించారు. రానున్న స్ధానిక సంస్ధల ఎన్నికలలోప్రతి స్ధానంలో వైసిపి అభ్యర్దుల గెలుపుకు కృషి చేయాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దూషించారని మండల వైసిపి నేతలు తెలిపారు. రాబోయే 2029 ఎన్నికలలో వైఎస్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కర్ని గుర్తుపెట్టుకొని ఒక్కోక్కరికి సముచిత న్యాయం కల్పిస్తామని జగన్ తెలిపామన్నారు.

## కంటి వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోండి



**సీతారామపురం జూన్ 3 ప్రభాతవార్త** మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఈనెల 4 వ తేదిన పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు మెడికల్ క్యాంపు కో ఆర్డినేటర్ సంజయ్‌తెలి పారు. బుధవారం స్ధానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో స్ధానిక నాయకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. కంటి పరీక్షలు చేయించుకోదల చినవారు ఒరిజనల్ ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, సెల్ నెంబర్‌ను వైద్యశిబిరం తీసుకొని రావాలని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు ఇస్తారని , అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స తు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల యూత్ అధ్యక్షులు పసుపులేని వికాస్ బాబు, మండల టిడిపినాయకుడు శింగాల నాగేష్‌యాదవ్, మాజీ సర్పంచ్ ఆదెయ్య, బండి రవికుమార్, కాశీపోగు రాజేష్ తదిరతులు పాల్గోన్నారు.

## జీబీకేఆర్ ఎస్టీ కాలనీని సందర్శించిన ఎంపీడీవో



**వింజమూరు, జూన్ 3, ప్రభాతవార్త** వింజమూరు మేజర్ పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్ ఎస్టీకాల నీని ఎంపీడీవో కే. శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కె. రామారావుతో కలిసి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కాలనీలోని ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకునేందుకే పర్యటించారు. ఎంపీడీవో బృందం కాలనీలోని ప్రతి వీధిలో కలియతిరుగుతూ కాలనీవాసులను నేరుగా కలిసింది. తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల పరిస్థితి, పారిశుధ్యం లాంటి మౌలిక వసతులపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి? వాటిని ఏ విధంగా పరిష్కరిస్తే బాగుంటుంది? అని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి స్వయంగా కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రధానంగా తాగునీటి ఎద్దడి, లోవోల్టేజ్ సమస్య, వీధిదీపాలు వెలగకపోవడం వంటి సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీడీవో ఈ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య పునరావృతం కాకుండా పైప్‌లైన్ల మరమ్మతులు చేపడతామని, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి లోవోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే పారిశుధ్య పనులు ప్రతిరోజూజరిగేలాచూస్తామని చెప్పారు. సందర్శన అనంతరం పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అధికారులతో ఎంపీడీవో మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై వెంటనే నివేదిక తయారు చేసి నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి అందాలి. ఎస్టీ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేలా చూస్తాం అని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది కాలనీ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. అధికారులు నేరుగా కాలనీకి వచ్చి సమస్యలు అడిగి తెలుసుకోవడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ రహదారి ప్రమాదాలపై ఆర్డీఓ సమీక్ష



**కలిగిరి, జూన్ 3, ప్రభాతవార్త** కావలి దుత్తలూరు జాతీయ రహదారిలోని కలిగిరి మండలంలో ఉన్న జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలపై కావలి ఆర్డీఓ డి.ఎలీషా బాబు బుదవారం వివిధశాఖల అధికారులు, ప్రజా ప్రతినిదులతో సమీక్షనిర్వహించా రు. ఆర్డీఓ సమీక్షపై వివరాలు బహిర్గతం చేయనప్పటికీ జిల్లా కలక్టర్ ఆదేశాలపై ఈసమీక్ష నిర్వహించినట్లు తెలుస్తుంది. ఇటీవల కాలంలో జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈసమీక్ష ప్రాద్యన్యత సంతరించుకుంది. కలిగిరిలోని కోయ్యల మిల్లు సమీపంలో రాత్రివేళ ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కూటరిష్టు ఆప్రమాదంలో అక్కడి కక్కడే మృతి చెందిన విషయం విదితమే. దీనిపై సీరియస్ అయిన ఉదయగిరి యంఎల్ఏ జరిగిన విషయంకలక్టర్ దృష్టికి తీసుకెళ్లగా దానిపై ఆర్డీఓ సమీక్షనిర్వహించినట్లు ఈ ప్రమాదానికి సంభందించి పలుశాఖల అదికారులను వివరణ కోరినట్లు తెలుస్తుంది. కలిగిరికి వచ్చిన ఆర్డీఓ అధికారులతో కలసి కొయ్యలమిల్లువద్ద జరిగిన ప్రమాదంపై అడిగి తెలుసుకున్నారు. అంతేగాక రోడ్డు పక్కనేఉన్న మిల్లు విషయంలో అదికారులతో నూ, మిల్లు యజమానులతోనూ మాట్లాడినట్లు తెలిసింది. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పూసాల వెంగపనాయులు, వివిధశాఖల అదికారులు, పాల్గొన్నారు. అనంతరం కలిగిరి మండలంలో జాతీయ రహదారి పనులు పూర్తికాకుండానే టోల్‌గేట్ ఎలా ఊపన్ చేస్తారంటూ సంభందిత అదికారులను అడిగినట్లు ,దానికి నివేదిక తయారు చేయాలని మండల అధికారులతో తెలిపినట్లు తెలుస్తుంది.

## సంబంధిత అధికారులు రోడ్డు మార్జిన్ చూపనందువల్లో కలిగిరిలో డ్రైనేజీ పనులు నిలిపి వేశాం



**కలిగిరి, జూన్ 3, ప్రభాతవార్త** కలిగిరి పట్టణంలో డ్రైనేజి పనులు ఆగిపోవడానికి తమ తప్పేమీలేదని నేషనల్ హైవే డిఇ నాగిరెడ్డి తెలిపారు. బుదవారం కలిగిరిలో ఆర్డీఓతో జరిగిన సమీక్ష అనంతరం విలేఖర్లు అడిగిన ప్రశ్నకు డిఇఒ పై విదంగా సమాదాన మిచ్చా రు. కలిగిరిలో గత రెండు సంవత్సరాలుగా రహదారి వెడల్పు ప్రక్రియ పై సంగ్దిదం నడుస్తుంది. నేషనల్ హైవేఅదికారుల అదిగో వస్తున్నారు. ఇదిగో బిల్డింగులు పగులకోడతారని వుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీనితో కొందరు షాపులు కట్టుకోవాలన్నా, కొందరు షాపులు కొనుగోలు చేయాలన్నా విస్తరణ అనంతరం చేసుకుదాంలే అంటూ మీన మేషాలు లెక్క పెట్టుకుంటున్నారు. ఇటీవల కాలంలో కలిగిరిలో కూడా అధికారుల అడాఉడి ఎక్కువైంది. దీనిపై విలేఖర్లు డిఇతో సహదారి విస్తరణపై ప్రశ్నించగా జాతీయ రహదారి విషయంలో అధికారులు తమకుకలిగిరి టౌన్లో 80మీటర్ల రోడ్డు కొలతలు గలరోడ్డుకు స్తలం కేటాయించినట్లు అప్పట్లోనే ఇవ్వడం జరిగిందన్నారు. కానీ తాము పనులు పూర్తి చేసినా టౌన్లో మాత్రం తమకు చెప్పిన విదంగా అధికారులు తమకు రోడ్డు వెంబడి స్తలం చూపనందువల్లే డ్రైనేజి వేయలేక పోతున్నామన్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు సహకరించి రోడ్డుకు ఇరువైపులా 3అడుగుల స్తలం ఇవ్వగలిగితే గ్రైనేజి వేస్తామన్నారు. ప్రస్తుతానికి నేషనల్ హైవేపనులు తమకు అప్పగించిన కాడికి వేయడం జరిగిందని డిఇ తెలిపారు.

## నేదురుమల్లి రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలో సామూహిక శ్రీమంతాలు



**చిల్లకూరు, జూన్ 3, ప్రభాతవార్త** మండలంలోని కడివేడు పంచాయతీ పరిధిలోని నిధులు రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో బుధ వారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నేదురుమల్లి రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలో నమోదైన ఇద్దరు మహిళలు గర్భవతులై ఉన్నందున వారిని గుర్తించి వారికి ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీల మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడీ కేంద్రం సిబ్బంది గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఇద్దరు మహిళలకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. గర్భవతులైన ఇద్దరు మహిళలకు చీరలు పసుపు కుంకుమ గాజులుతో వారికి శ్రీమంతం నిర్వహించారు. అనంతరం వేసవిలో వడగాల్పులు తగలకుండా వారికి ఉపశమనం కలిగించే నిమిత్తం హోమియో మందులను కూడా కాలనీవాసులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడీ సిబ్బంది గర్భవతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శరీరానికి నిప్పంటించుకుని మహిళ ఆత్మహత్య



**నెల్లూరు క్రైమ్, జూన్ 3, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జొన్నవాడ ఆర్చి సమీపంలో బుధవారం ఓ మహిళ ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మహిళ శరీరం మంటలు తగలబడుతున్నదని స్థానికులు గమనించి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సీఐ వేణు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే మహిళ పూర్తిగా కాలి బూడిదయ్యారు. తొలుత అనుమానాస్పద మృతిగా పోలీసులు భావించినప్పటికీ కొందరు ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు మహిళ తనకు తానే అంటించుకున్నట్లు నిర్ధారణకు వచ్చారు. మృతురాలికి సుమారు 40 ఏళ్ళ వయసు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉన్నత విద్యను అందించి దేశానికి ఉత్తమ పౌరులను అందించడమే లక్ష్యం

### - యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్



**గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త** మంచి ఉన్నత విద్యను అందించి దేశానికి ఉత్తమ పౌరులను అందించడమే లక్ష్యంగా కాంచీపురం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం యూనివర్సిటీ స్థాపించడం జరిగిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ వెల్లడించారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని బ్రాహ్మణ సేవా సంఘం కళ్యాణ మండపంలో కాంచీపురం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వమహా విద్యాలయం యూనివర్సిటీ స్పాట్ అడ్మిషన్ల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కంచి కామకోటి పీఠం జగద్గురు శ్రీ శంకరాచార్య స్వాములవారి మార్గదర్శకంతో యువతకు క్రమశిక్షణ శిక్షణ విలువలతో కూడిన విద్యను అందించాలని లక్ష్యంతో యూనివర్సిటీ స్థాపించామని తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు ఫీజు రాయితీ ఇస్తున్నామని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఆనిమెళ్ళ శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా విలువలతో కూడిన విద్యను అందించాలని లక్ష్యంతో యూనివర్సిటీ స్థాపించడమే కాకుండా పేద విద్యార్థులకు ఫీజు రాయితీ ఇవ్వడం ఎంతో అభినందనీయమని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిన్ వెంకటరమణ, సురేంద్ర మైధిలి, బ్రాహ్మణ సంఘ సభ్యులు లలితమ్మ, పురుషోత్తం, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతకువారి కండ్రిగ అంగన్‌వాడి కేంద్రంలో ఆర్బీఐ అవగాహన సదస్సు




**చేజర్ల, జూన్ 3, ప్రభాతవార్త** ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడం, బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏపీఎంలు సుజీవన, సిసి సుధాకర్‌లు పేర్కొన్నారు. బుధవారం నూతకువారి కండ్రిగలోని అంగన్ వాడి కేంద్రంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) ఆధ్వర్యంలో డిపాజిటర్ల విద్య, అవగాహన (డీఈఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంకుల్లో పొదుపు చేయడం, డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు పాటించడం, మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్విని యోగం చేసుకోవడం వంటి అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా స్వావలంబన సాధిం చేందుకు పొదుపు అలవాటు ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీబీ) ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్ కోఆర్డినేటర్ గురుస్వామి, రిసోర్స్ పర్సన్ నేహ నిష్మా, ట్రీస్ గౌరవ అధ్యక్షులు నౌరాజ్ తదితరులు పాల్గొని మహిళలకు ఆర్థిక నిర్వహణ, బ్యాంకింగ్ సేవలవినియోగంపై సూచనలు చేశారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు హాజరై కార్యక్రమాన్నిఆసక్తిగావీక్షించారు. ప్రజల్లో ఆర్థికచైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## స్థానిక సంస్థల ఎన్నిలే లక్ష్యంగా పనిచేయాలి



**రాపూరు, జూన్ 3, ప్రభాతవార్త** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు పనిచేయాలని రాపూరు సొసైటీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి కోరారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామ కృ ష్ణ ఆదేశాల మేరకు, రాపూరు మండల తె లుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి సూచనలతో బుధవారం క్లస్టర్ 3 కన్వీనర్ చెన్ను పెంచల రెడ్డి అధ్యక్షతన క్లస్టర్ పరిధిలో యూనిట్ సమావేశం స్థానిక షాధిమంజిల్‌లో నిర్వహించారు. ఈ సమా వేశానికి హాజరైన బుత్ కన్వీనర్‌లు, పార్టీ నాయకులతో వెంకటేశ్వర రెడ్డి, పెంచల రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెలుతూ ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నట్లు చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలలోకి తీసుకొని వెల్లి విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరారు. రానున్న ఎన్నికలలో క్లస్టర్ పరిధిలో నూరు శాతం తెలుగుదేశం పార్టీకి వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, షాధిమంజిల్ ఛైర్మన్ షేక్ ముక్తియార్, మండల ప్రధానకార్యదర్శి మూరంరెడ్డి మధు సూధన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరి ఫఠాన్ ఛాన్ భాషా, క్లస్టర్ కోకన్వీర్ అహమద్, నాయకులు ఇసళ్ళ సూర్య ప్రకాష్, కూకటి పెంచలయ్య, ఏటూరు నాగ భూషణం రెడ్డి, మూరంరెడ్డి వినయ్ రెడ్డి, పరంధామి రెడ్డి, నల్లవడ్ల బాస్కర రెడ్డి, సమయం ప్రసాద్, పాంద్ర చంద్రశేఖర్, అప్సర్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## కుట్టుమిషన్ అందజేసి దాతృత్వం చాటుకొన్న రామమూర్తి



**కావలి, జూన్ 3 ప్రభాతవార్త :**కావలి పట్టణం నివాసులు ఆర్.రామమూర్తి తల్లి స్వర్గీయ ఆర్.రాధమ్మ జ్ఞాపకార్థం పట్టణంలోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ ద్వారా కుట్టుశిక్షణ నేర్చుకున్న ప్రసన్న అనే నిరుపేదకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను అందజేసి దాతృత్వం చాటుకొన్నారు. ఈ సందర్బంగా దాత రామమూర్తి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తన ఇంటిలో శుభ, అశుభ కార్యాలకు సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు, సంస్థ కార్యాలయంలోని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నానని తెలిపారు. ఇందులో భాగంగా మా తల్లి రాధమ్మ జ్ఞాపకార్థంగా పేద మహిళకు కుట్టుమిషన్ అందజేశానని తెలిపారు. గతంలో కూడా మా తండ్రి జ్ఞాపకార్థంగా కుట్టుమిషన్ అందజేయడం జరిగిందని తెలిపారు. పేద మహిళలు ఆర్థికంగా ఎదిగినపుడే ఉచిత కుట్టు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న ఆటోడ్రైవర్ సురేంద్రను అభినందించారు. మహిళా సాధికారత కోసం రాబోయే రోజుల్లో సంయుక్త సేవా సంస్థ ద్వారా అనేకమందికి సేవలందిస్తానని తెలిపారు. కుట్టుమిషన్ తీసుకున్న దాత రామమూర్తికి, సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర కుట్టుశిక్షణ ట్రైన్ శిరీష, కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



కావలి, జూన్ 3 ప్రభాతవార్త :ప్రస్తుత సమాజంలో పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని సమాజం కోసం సేవ చేసేందుకు జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని జిల్లా జన విజ్ఞాన వేధిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎంవి.చలపతి, ఏ.విజయ్‌కుమార్‌లు తెలిపారు. పట్టణ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక రవి నర్సింగ్ హోమ్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రధానంగా నాలుగు ముఖ్యమైన అజెండా అంశాలైన జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు, జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం ర్యాంకర్స్‌డే, జెవివి సభ్యుల పదవి విరమణ మహోత్సవం గురించి సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా జనవిజ్ఞానవేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి.చలపతి, ఎ.విజయకుమార్‌లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలునాటడం, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు పర్యావరణ అనుకూల అలవాట్లపై విద్యార్థులను ప్రజలను చైతన్యపరచాలని, భవిష్యత్తులో జెవివి ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాంకర్స్‌డేలో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారిని సత్కరించడం ద్వారా మరింత మంది విద్యార్థులను ఉన్నత ఆశాయాల్లోకి తీసుకురావాలని అకాంక్షించారు. అనంతరం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. శాస్త్రీయ సమాజ నిర్మాణ భలోపేతానికి, శాస్త్రీయ ప్రచారానికి ఎనలేని సేవలు అందించి ఉద్యోగ విరమణచేస్తున్న సీనియర్ కార్యవర్గ సభ్యులకు వేదిక తరపున సత్కరించడం జరుగుతుందన్నారు. జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరండి అనే గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశంలో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు, పాపిశెట్టి జానకిరామ్, సీనియర్ నాయకులు ఆకుల రమణయ్య, ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, ఎస్‌కె.ఖాదర్‌బాషా, కె.హరినారపరెడ్డి, శ్రీకర్ల వెంకయ్య, సి.కల్లయ్య, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ హెచ్‌ఎంలతో సమావేశం



**గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త** గూడూరు మండల విద్య వనరుల కేంద్రంలో క్లస్టర్ హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏంఈఓ 1 మాధవ రావు మాట్లాడుతూ ప్రతి క్లస్టర్‌లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి ఐదు సంవత్సరాలు పై బడిన పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా సెకెండరీ గ్రేడ్ టీచర్స్‌కు జరిగే ఎఫ్ఎల్ఎన్ పై చర్చించి సమాచారం సేకరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా తీసుకోవాల్సిన చర్యల పై సూచనలు, సలహాలు అందించారు.

## సిస్టర్ రమ సేవలు అభినందనీయం

### - జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్



**నెల్లూరు,జూన్ 3, ప్రభాతవార్త-వైద్యం** వియాని హోమ్ డైరెక్టర్ సిస్టర్ రమ సేవలు అభినందనీయమని పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. బుధవారం రమ సిస్టర్ బదిలీపై వెళుతున్న సందర్భంగా వియాని హోమ్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులకు స్కాలర్షిప్ అందించారని, ఎందరో వికలాంగులకు వీల్ చైర్లు ఇవ్వడం జరిగిందన్నారు. నిరు పేదలకు కుట్టు నేర్పియడంతో పాటు వారికి ఉచితంగా మిషన్లు అందించారని, నెల్లూరు రూరల్, కోవూరు, బుచ్చి, విడవలూరు, కొడవలూరు, పొదలకూరు, గూడూరు, తదితర ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల నిర్మాణానికి సహకరించారని ఆయన పేర్కొన్నారు. ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా కళ్ళద్దాలు కూడా అందించారని అన్నారు. జిల్లా పీహెచ్‌పి గౌరవాధ్యక్షులు అనుముల జయ ప్రకాష్ మాట్లాడుతూ 197 మంది విభిన్న ప్రతిభావంతుల కొరకు సేవలు అందించారని, వియాని హోమ్‌లోని పేద పిల్లలకు విద్య, వైద్యం, సంరక్షణ కొరకు ఎనలేని సేవలు అందించారని, వారి సేవలు సమాజానికి ఎంతో అవసరం అన్నారు. ఈ సందర్భంగా రమ సిస్టర్‌ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆబైడింగ్ హోప్ ట్రస్ట్ డైరెక్టర్ డా. నిర్మల్ కుమార్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ షేక్ రసూల్, ఫాదర్ రోసారియో, బెనర్జి, సిస్టర్ గ్లోరీ, జయ, రూబీ, మ్యాగీ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

**నెల్లూరు,జూన్ 3, ప్రభాతవార్త-వైద్యం** 33/11 కెవి డిఎస్ఆర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి గౌతమి నగర్ ఫీడర్‌లో కొత్త లైన్ ఏర్పాటు కారణంగా గాంధీ నగర్, ప్రగతి నగర్, సూర్య ప్రకాష్ కాలనీ, రామ చంద్ర మిషన్ పరిసర ప్రాంతాలలో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. శ్రీధర్ తెలిపారు. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన తెలియచేసారు.

## ఖాతాదారుల చెంతకే బ్యాంకు సేవలు



**వింజమూరు, జూన్ 3, ప్రభాతవార్త** వింజమూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు నూతన చీఫ్ మేనేజర్‌గా సలకంచెరువు చంద్ర బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా ధర్మవరం ఎస్బిఐ బ్రాంచ్ నుండి బదిలీపై వచ్చిన ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే ఖాతాదారుల సేవకే తొలి ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో ప్రముఖ ఖాతాదారులను స్వయంగా కలవడం ప్రారంభించారు. ఎస్బిఐ అందిస్తున్న నూతన సేవలు డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాలు రుణ పథకాలపై ఖాతాదారులకు అవగాహన కల్పిస్తూ ఖాతాదారుల శ్రేయస్సు ఎస్బిఐ లక్ష్యం అనే నినాదంతో పని చేస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు జిల్లా విశ్రాంత వైద్యులు కె. మాశిలామణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్బిఐ అందిస్తున్న సేవలు డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాలు ఖాతాదారుల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తున్న బ్యాంకు విధివిధానాలు ఆయనకు వివరించారు. అలాగే బ్యాంక్ అభివృద్ధికి ఖాతాదారుల అభిప్రాయాలు సూచనలు తెలుసుకుంటున్న మేనేజర్ చంద్ర బాధ్యతా యుత పనితీరును డాక్టర్ మాశిలామణి ప్రత్యేకంగా అభినందించారు. ఖాతాదారుల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించే దిశగా చీఫ్‌మేనేజర్ తీసుకుంటున్న చొరవ ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం చీఫ్ మేనేజర్‌ను శాలువ పూలమాలతో డాక్టర్ ,ఆయన తనయుడు డాక్టర్ ప్రశాంత్ ఘనంగాసత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన మూడు రోజుల్లోనే ప్రముఖులను కలుస్తూ బ్యాంకు సేవలపై అవగాహన కల్పిస్తున్న చీఫ్ మేనేజర్ కార్య దక్షత పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్‌కు సర్వంసిద్ధం
## - 5 నుంచి ప్రక్రియ ప్రారంభం

**కోట, జూన్ 3 ప్రభాతవార్త** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధమైంది. పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఈ నెల 5 నుంచి ప్రక్రియ మొదలుకానుంది. కొత్త ఓటర్ల నమోదుతో పాటు చనిపోయిన, స్థానికంగా ఉండని వారు పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించనున్నారు. ఇప్పటికే వీఆర్‌ఓలు, ఏఇఆర్‌ఓలు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేస్తారు.
15 నుంచి ఇంటింటికి బిఎల్‌ఓలు ఈ నెల 15వ తేదీ నుంచి బిఎల్‌ఓలు ఇంటింటి సర్వే చేపట్టి నెలరోజులు..అంటే జూలై 14 నాటికి పూర్తి చేయాల్సి ఉంటుంది. 21న అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల ముసాయిదా జాబితా అందుబాటులో ఉంచుతారు. ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 18 నాటికి వీటిని ప్రచురిస్తారు. అదే నెల 22న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నారు.

## రైల్లో నుంచి జారిపడి వ్యక్తి మృతి



**బిట్రగుంట జూన్ 3 ప్రభాతవార్త** కావలి జీఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి తెట్టు రైల్వే స్టేషన్ల మధ్య దిగువ లైన్ లో కి.మి 231/1618 పోస్టుల మధ్య సుమారు 2530 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని మగవ్యక్తి రైలు నుండి జారిపడుట వలన కలిగిన గాయములకు మరణించారని రైల్వే పోలీసులు తెలిపారు . మృతి చెందిన వ్యక్తి బులుగు రంగు నిండు చేతుల టీషర్ట్, నలుపు రంగుప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుని ఆచూకీ తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## రైల్వే ఇన్స్టిట్యూట్‌లో సమీక్షా సమావేశం



**బిట్రగుంట జూన్ 3 ప్రభాతవార్త** బిట్రగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ కి సంబందించిన అభివృద్ధి పనులు గురించి సమీక్ష సమావేశం బుధవారం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో ఇన్స్టిట్యూట్‌సెక్రటరీ మోమిడి మల్లికార్జున,కోశాధికారి, విజయ్‌భాస్కర్, సభ్యులు నాగేంద్ర బాబు, ఎస్‌ఎస్‌ఈ, సిఅండ్ డబ్ల్యు విజయ్‌వర్ధన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెక్రటరీ మల్లికార్జున మాట్లా డుతూ 2023 కొత్త కమిటీ ఏర్పాటైన తర్వాత అప్పుడు 650 రూపాయలు నిల్వ ఉందని ఆతరువాత వచ్చిన అమౌంట్‌తో పాత బకాయిలు గత రెండు ఏళ్లకి మెంబెర్స్ గిఫ్ట్ బాక్సులు అలాగే ఇన్స్టిట్యూట్ రిపేర్స్ చెయ్యడం జరిగిందన్నారు. ఇన్స్టిట్యూట్ అభివృద్ధి గురించి సీనియర్ డిపిఓ, రైల్వే ఏడీఈఎన్ కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింద న్నారు. దానికి గాను ఇన్స్టిట్యూట్ రూఫ్ సీలింగ్ ఫ్లోరింగ్ మరియు బిల్డింగ్స్ అన్నింటికి వైట్ వాష్,అవుట్ డోర్ జిమ్, స్పోర్ట్స్ కునిధులు చేస్తారని హామీ ఇచ్చారని సమావేశంలో తెలిపారు.

## కప్పరాల తిప్పలో కార్డెన్ సెర్చ్



**బిట్రగుంట జూన్ 3 ప్రభాతవార్త** బోగోలు మండలం బోగోలు మేజర్ పంచాయతీలోని కప్పరాలతిప్పలో బుధవారం వేకువజామున కావలి రూరల్ సీఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కావలి డిఎస్పి సూచనలతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భం గా కాలనీలో ప్రతి ఇంటిని జల్లెడ బట్టితనిఖీలు నిర్వ హిం చారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పత్రాలు లేని 20 మోటార్ సైకిళ్ళు, ఆటో ఒకటి స్వాధీనం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా సీఐ విలేకరులతో మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ కార్యక్రమం ఇక నిరంతరం నిర్వహించడం జరుగు తుందన్నారు. అక్రమంగా గంజాయి, నాటు సారా విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో సరిఅయిన ధ్రువీకరణ పత్రాలు వాటికి సంబంధించిన ఆధారాలు చూపిస్తే వాహనాలను అప్పజెప్పడం జరుగుతుం దన్నారు. ఈ తనిఖీల్లో బిట్రగుంట, అల్లూరు, దగదర్తి ఎస్ఐలు రామకృష్ణ, శ్రీనివాసుల రెడ్డి, మహేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## చికెన్ వ్యర్థాల వాహనం సీజ్



**కొడవలూరు, జూన్ 3 ప్రభాతవార్త:** చెన్నై నుంచి బుచ్చి మండలం కొట్టాల గ్రామంలోని చేపల చెరువులకు తరలిస్తున్న చికెన్ వ్యర్థాల వాహనాన్ని కొడవలూరు పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. రాజుపాలెం-బుచ్చి రోడ్డులోని దాసరిపాలెం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో వాహనాన్ని అడ్డుకుని పరిశీలించగా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. అనంతరం వాహనాన్ని సీజ్ చేసి కోర్టుకు పంపినట్లు కొడవలూరు ఎస్సై కోటిరెడ్డి తెలిపారు. అక్రమ వ్యర్థాల రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## డ్రాయింగ్, క్విజ్ పోటీలతో సందడి



**కొడవలూరు,జూన్ 3 ప్రభాతవార్త:** కొడవలూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా లైబ్రేరియన్ కె.రాజేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు.శిబిరానికి హాజరైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమప్రతిభను ప్రదర్శించారు .ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, సాధారణ విజ్ఞానం పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు. పోటీల్లో విజేతలకు శిబిరం ముగింపు రోజున బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. గురువారం ఆటల పోటీలు నిర్వహించనున్నందున విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. శిబిరం లో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ నాశిన వెంకటరమణయ్యకు ఘన నివాళి



**విడవలూరు, జూన్ 3 ప్రభాతవార్త:** మాజీ సర్పంచ్ నాశిన వెంకటరమణయ్య ఐదో వర్ధంతి సందర్భంగా విడవలూరు అంకమ్మ తల్లి ఆలయ ఆవరణంలో బుధవారం కుటుంబ సభ్యులు ఘనంగావర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు, ఈస్టర్ ఛానల్ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం నాశిన వెంకటరమణయ్య సేవలను స్మరించుకుంటూ పలువురు మాట్లాడారు. నాయకులు తుళ్లూరు గోపాల్ అభిమానులు రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాత జ్ఞాపకార్థం బాల ఆశ్రమంలో అన్నదానం



**కొడవలూరు,జూన్ 3 ప్రభాతవార్త:** విడవలూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాశిన వెంకటరమణయ్య ఐదోవర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వెంకట రమణయ్య చిన్న కుమారుడు నాశిన మల్లికార్జున కుమారులు రాజేష్, మహేష్లు తాత జ్ఞాపకార్థంగా కొడవలూరు మండలం నార్త్ రాజుపాళెంలోని విశ్వజనని బాల ఆశ్రమంలో చిన్నారులకు ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేశారు. అలాగే వావిళ్లలోని వృద్ధులకు కూడా మధ్యాహ్న భోజనాలను అందించారు. ఈ సందర్భం గా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ నాశిన వెంకటరమణయ్య చిన్న స్థాయి నుంచి ఎదిగి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తిగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఆయన సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కుటుంబ సభ్యులు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. వెంకటరమణయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. రాజేష్, మహేష్లు తమ తాత జ్ఞాపకార్థంగా ఆశ్రమ చిన్నారులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆశ్రమ చిన్నారులు, నిర్వాహకులు దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు టీడీపీ ఓటరు జాబితా ప్రతినిధుల సమీక్ష



**కొడవలూరు,జూన్ 3ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం పీఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించే ఓటరు జాబితా ప్రతినిధుల (బీఎల్ఏ) సమీక్ష కార్యక్రమానికి టీటీడీ బోర్డు సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్బ్యూరో సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ఓటరు జాబితా ప్రతినిధులు, సమూహ బాధ్యులు, యూనిట్ బాధ్యులు, పోలింగ్ కేంద్రాల బాధ్యులు, ఐటీడీపీ సభ్యులు, గ్రామ టీడీపీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలతో సమావేశమై పార్టీ సంస్థాగత అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు కోరారు.

## వేరుశనగ రైతులకు అవగాహన

### ఖేత్ బచావో అభియాన్పై సూచనలు



**విడవలూరు, జూన్ 3 ప్రభాతవార్త:** మండ లంలోని ఊటుకూరు, ముదివర్తి గ్రామాల్లో వేరుశనగ పంట పొలాలను కోవూరు ఏడీఏ జి. అనిత బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఊటుకూరులో రైతులతో సమావేశమై అధిక యూరియా వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ముదివర్తి గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త కిరణ్ కుమార్ రెడ్డి రైతులకు జీవన ఎరువులైన అజోస్పైరిల్లం, పీఎస్బీ, కేఆర్బీ ప్రాముఖ్యతను వివరించారు. వాటి వినియోగం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు పంట దిగుబడి మెరుగుపడుతుందని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రామ్మోహన్ వేరుశనగ పంటలో చేపట్టాల్సి న సస్యరక్షణ చర్యలపై రైతులకు సూచనలు చేశారు. జీవన ఎరువులైన మెటారిజియం, ప్యాసిలోమైసిస్ వినియోగం వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నాణ్యమైన దిగుబడి పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీఓ సీహెచ్ఎస్ లక్ష్మి, వీఏఏలు ప్రవీణ్, సాయిలక్ష్మి, వెన్నెల, చెంచులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళా వైభవంతో మెరిసిన గండవరం
### : గిరిజన కళామండలి ప్రదర్శనలకు గ్రామస్థుల ప్రశంసలు



**కొడవలూరు, జూన్ 3 ప్రభాతవార్త:** అంతరించి పోతున్న జానపద కళలు, బాలానాటకాలను పరిరక్షిస్తూ సామాజిక చైతన్యాన్ని వ్యాప్తి చేస్తున్న చెంచులక్ష్మి గిరిజన కళామండలి కళాకారులు గండవరం గ్రామస్థుల ప్రశంసలు అందు కున్నారు. విజయవాడ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బుధవారం కొడవలూరు మండలం గండవరం గ్రామంలో నిర్వహించిన జానపద కళా ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాలను ప్రతిబింబిస్తూ కళాకారులు ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అభివృద్ధి సాధించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా అవగాహన కల్పించాలని సందేశాత్మకంగా కళారూపాల్లో ప్రదర్శించారు.పర్యావరణ పరిరక్షణ, చెట్ల పెంపకం,సామాజిక బాధ్యత వంటి అంశాలపై కూడా చైతన్యం కల్పించారు.ఈ ప్రదర్శనలో కాకియానాదయ్య, కోడూరు నాగరాజు, దామర్ల వీరరాఘవయ్య, ఎస్.డి.అహ్మద్,శిరీష, ఆర్.సుభాషిణి,బుర్రరత్నమ్మ, సూరి అనిత,కాకిసుబ్బరత్నమ్మ ,సాయి, శ్రీనివాసులు తమ నటన,గానం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుని ప్రశంసలుఅందుకున్నారు.కార్యక్రమానికి గ్రామస్థులు,కళాభిమానులు పెద్దసంఖ్యలోహాజరైవిజయవంతం చేశారు.జానపద కళారూపాలద్వారా సామాజికచైతన్యం కల్పిస్తున్నకళాకారులను స్థానికులు అభినందించారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై బీఎల్వోలకు అవగాహన



**విడవలూరు, జూన్ 3 ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి పరిశీలన నిర్వహించే బీఎల్వోలు క్షేత్రసాయిలో సమ గ్రంగా తనిఖీలు చేపట్టి నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించా రు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బీఎల్వోలు ఇంటింటి సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన కొత్త ఓటర్ల పేర్లు నమోదు చేయడంతో పా టు మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను గుర్తించి జాబితాను నవీ కరించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడు వులోగా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఇంటింటి ఓటరు పరిశీలనకు అవ సరమైన 18 రకాల ఎన్నికల సామగ్రితో కూడిన కిట్‌లను బీఎల్వోలకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీఎ ల్వోల సౌకర్యార్థం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గొడుగు, తాగునీటి బాటిల్‌తో పాటు ఇతర అవ సరమైన సామగ్రిని అందజేసిందన్నారు. వాటిని వినియోగించుకుని ఇంటింటి పరిశీలనను సమర్థవంతంగా నిర్వహించి, నిర్ణీత గడువులోగా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అబ్దుల్ సలాం, ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

## కండలేరులో 38.170 టీయంసీల నీటిమట్టం

**రాపూరు, జూన్ 3, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో బుదవారం ఉదయానికి 38.170 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జలాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 1280 క్యూసెక్కులు,హెడ్ రెగ్యులేటర్ పవర్ హౌస్ ద్వారా 700 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2030 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## తిరునాళ్లలో ఘోరం

### - యువకులపై బీరు సీసాలతో దాడి..
### - ఒకరి పరిస్థితి విషమం..!
### - ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెంలో ఘటన
### - డ్యాన్స్ ప్రోగ్రాం చూసి వస్తుండగా అటాక్..
### - పది మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు





**ఇందుకూరుపేట,జూన్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముదివర్తిపాలెం గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. పోతురాజు స్వామి తిరునాళ్ల ఉత్సవాల సంద ర్భంగా జరిగిన ఘర్షణ ఇద్దరు యువకులపై ప్రాణాంతక దాడికి దారితీసింది. పండుగ వాతావరణంలో ఒక్కసారిగా హింస చెలరేగడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఘటన వివరాల్లోకి వెళ్తే.. ముదివర్తిపాలెం గ్రామంలో వెలసిన శ్రీ పోతురాజు స్వామి తిరునాళ్ల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో (డ్యాన్స్ ప్రోగ్రాం) భాగంగా కుడితిపాలెం గ్రామానికి చెందిన నాగూర్ భాషా, షఫీ అనే ఇద్దరు యువకులు ముదివర్తిపాలెం వచ్చారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత డ్యాన్స్ ప్రోగ్రాం ముగించుకుని వారు తిరిగి తమ గ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో ముదివర్తిపాలెం గ్రామ శివార్లలోకి రాగానే, ముందే మాటు వేసిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వీరినిఅడ్డుకున్నారు. క్షణికావేశంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకుదారితీసింది.ఈ నేపథ్యంలో తీవ్ర ఆగ్రహానికి లోనైన సదరు దుండగులు,తమ వద్ద ఉన్న బీరుసీసాలతో నాగూర్ భాషా, షఫీలపై ఒక్కసారిగా విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. తల, ముఖం,చేతులపై సీసాలతో పొడవడంతో ఇద్దరు యువకులు రక్తపు మడుగులో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు.

**నెల్లూరు ఆసుపత్రికి తరలింపు:** బాధితుల ఆర్తనాదాలు విన్న స్థానికులు, గ్రామస్తులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. జనాన్ని చూసి దాడికి పాల్పడిన నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్రంగా గాయపడి, రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న నాగూర్ భాషా, షఫీలను గ్రామస్తులు వెంటనే చికిత్స నిమిత్తం నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి (జిజిహెచ్)తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్లో నాగూర్ భాషా తలకు తీవ్రమైన గాయాలు కావడంతో అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.

**- రంగంలోకి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్:** ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఇందుకూరుపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు తీవ్రత దృష్ట్యా నెల్లూరు నుంచి ప్రత్యేకంగా క్లూస్ టీమ్‌ను, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించారు. ఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్న సీసా పెంకులు, రక్తపు నమూనాలను క్లూస్ టీమ్ సేకరించింది. డాగ్ స్క్వాడ్ నిందితులు పారిపోయిన మార్గాన్ని గుర్తించేందుకు ప్రయత్నించింది.

**- పది మంది కస్టడీలోకి:** ఎస్ఐ నవీన్ కుమార్ ఈ ఘోర ఉల్లాస భంగం, దాడి ఘటనపై ఇందుకూరుపేట సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) నవీన్ కుమార్ స్పందించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశామన్నారు. దాడికి పాల్పడ్డారనే అనుమానంతో ఇప్పటికే ఈ ఘటనలో ప్రమేయం ఉన్నట్లు భావిస్తున్న 10 మంది యువకులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారని ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం వారిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నామని, పాత కక్షల వల్ల ఈ దాడి జరిగిందా లేదా తిరునాళ్లలో తలెత్తిన తక్షణ వివాదమే కారణమా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు. త్వరలోనే నిందితుల పూర్తి వివరాలను వెల్లడించి, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్ కుమార్ స్పష్టం చేశారు.

## శుచి శుభ్రత తప్పక పాటించాలి



**(కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఏజెన్సీలు వంట వండే ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతతో పాటు శుచి శుభ్రత తప్పక పాటించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద విద్యార్థులకు అందించే భోజనంలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. వండే కూరల్లో పోషక విలువలు కలిగిన వస్తువులు సమపాళ్లలో ఉండేలా చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకంగా తమకు కేటాయించిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రతి ఏజెన్సీ ఆహారం వండే సమయంలో పాటించాల్సి న నియమాలను తప్పక అనుసరించాలన్నారు. అనంతరం వీడియో ద్వారా పలు విషయాలను ఏజెన్సీలకు అవగాహన కల్పించారు.

## స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి బుధవారం స్వచ్ఛపథం కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని డీఎల్‌పీవో డాక్టర్ పుత్తా రమణయ్య అన్నారు. మండలం పడుగుపాడు పంచాయతీలో జరుగుతున్న స్వచ్ఛపథం పనులను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజలు కూడా గ్రామాల పరిశుభ్రతకు తమవంతుగా సహకారం అందించాలన్నారు. ఈ స్వచ్ఛపథం కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి రోడుకు ఇరువైపుల ఉన్న చెత్తకుప్పలను తొలగించి స్వచ్ఛ గ్రామంగా మార్చేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సలీమ్, మేస్త్రి కరిముల్లా, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## నానో యూరియాపై రైతులు దృష్టి పెట్టాలి



**(కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ సీజన్‌లో వ్యవసాయం సాగు చేసే రైతులు నానో యూరియాపై కూడా దృష్టి పెట్టాలని మండల వ్యవసాయాధికారిణి టి. రజని అన్నారు. కోవూరులోని రైతు సేవా కేంద్రంలో బుధవారం అధిక యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఆమెమాట్లాడుతూ ఎకరానికి 3 బస్తాలు మాత్రమే యూరియా వాడుకోవాలని రైతులకు సూచించారు. యూరియాను రైతులు తమ ఇష్టానుసారంగా మోతాదుకు మించి వాడితే వాతావరణ కాలుష్యంతో పాటు భూమి కూడా నిస్సారమవుతుందన్నారు. ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్‌ను రైతు సేవా కేంద్రంలో చేసుకుని 11 అంకెలు గల విశిష్ట నెంబర్‌ను కలిగి ఉండాలన్నారు. రానున్న రోజుల్లో ఈ ఫార్మర్ ఐడీని ప్రభుత్వ పథకానికి లింక్ చేస్తారన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు చందన, రైతులు ఉన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ ఉద్యోగి మృతి



**(కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని అమరాన్ బ్యాటరీ సమీపంలో మంగళవారం రాత్రి నెల్లూరు నుంచి కోవూరుకు స్కూటీలో వస్తున్న సోమశిల ప్రాజెక్టు ఆఫీస్‌లో స్టెనోగా పనిచేస్తున్న తిరుమలశెట్టి మల్లికార్జున రావు అడ్డుగా కుక్క రావడంతో రోడ్డుపై పడి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యాలరావు తెలిపారు. కోవూరు మండలం ఇంద్రలోక్ అవెన్యూలో నివాసం ఉంటున్న తిరుమలశెట్టి మల్లికార్జునరావు నెల్లూరులోని సోమశిల ప్రాజెక్టు ఆఫీస్‌లో స్టెనోగా పనిచేస్తున్నారని, డ్యూటీ ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా పడుగుపాడు ప్రాంతంలో రోడ్డుకు అడ్డుగా కుక్క రావడంతో అదుపు తప్పి రోడ్డుపై పడి తీవ్రగాయాలపాలై అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడని ఈ మేరకు ఎస్సై తెలిపారు.

## రండి.. అంగన్‌వాడీ పిలుస్తోంది

**కోట, జూన్ 3 ప్రభాతవార్త** బడి బయట పిల్లవాడు ఉండకూడదన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో, ఐదేళ్లు పూర్తి చేసుకున్న పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడమే లక్ష్యంగా మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 20వ తేదీ వరకు అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారంచుట్టింది. ఇందులో భాగంగా అన్ని క్లస్టర్ల పరిధిలో కార్యకర్తలకు ఐసిడిఎస్ అధికారి మునికుమారి సమావేశం నిర్వహించారు. 12న అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించాల్సి ఉందన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు గర్భిణులు, బాలింతలు, తల్లులను చైతన్యం చేసే క్రమంలో అవగాహన ర్యాలీలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించినట్లు మునికుమారి వివరించారు. అంగన్‌వాడీల్లో చేరితే అటు ఆరోగ్యం, ఇటు చదువు కూడా ఉంటుందన్న విషయాన్ని ప్రధానంగా వివరిస్తామన్నారు.

## కోదండరామపురం ప్రజల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే



**బుచ్చి జూన్ 2 ప్రభాతవార్త** మున్సిపాల్టీలో పోలీస్‌శాఖ వారు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళేందుకువీలు లేకుండా దారి మూసి వేయ డంతో కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ,పలువురు మహిళలు ఎమ్మెల్యే ముందు ఈవిషయాన్ని వాపోయారు.హాస్టల్‌కి వెళ్లాలన్నా, దివ్యాంగుల స్కూల్‌కి వెళ్ళాలన్నా చుట్టు తిరిగి వెళ్లాలంటే దారి మూసి వేయడం వల్ల చాలా ఇబ్బంది అని తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఆమె 12 అడుగులు దారి వదిలిపెట్టాలని సిఐ శ్రీనివాసరావుకు సూచించారు.సిఐ అందుకు అంగీకరించారు. వెంటనే కోదండరామపురం ప్రజలు ఎమ్మెల్యేని శాలువాలు కప్పి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## త్వరలో రాజ్యసభకు వైయస్ షర్మిల

### - శుభాకాంక్షలు తెలిపిన నారపరెడ్డి



**నెల్లూరు అగ్రికల్చర్, జూన్ 3, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి త్వరలో రాజ్యసభకు వెళ్లనున్న నేపథ్యంలో ఆమెను బుధవారం నెల్లూరు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి బెంగుళూరు విమానాశ్రయంలో కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ నేత వైయస్ షర్మిల మరెన్నో ఉన్నత పదవులను నిర్వహించాలని ఆకాంక్షించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీపై ఆమెతో కాసేపు ముచ్చటించినట్టు ఆయన తెలిపారు.




## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే సునీల్‌కుమార్

### - నిరాడంబరంగా జన్మదిన వేడుకలు

**కోట, జూన్ 3 ప్రభాతవార్త** గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్‌కుమార్ అభివృద్ధి ప్రదాతగా ప్రజల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించారని తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. బుధవారం కోటలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ వద్ద ఎమ్మెల్యే సునీల్ కుమార్ జన్మదినం సందర్భంగా చిన్నారుల చేత కేక్ కట్ చేయించారు. జలీల్ అహ్మద్ మాట్లాడుతూ గూడూరు నియోజ కవర్గాన్ని గతంలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అభివృద్ధి చేశారని, ఆయన తర్వా త ప్రస్తుతం ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ఆ దిశగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను అక్కున చేర్చుకునే మనస్తత్వం గలవ్యక్తి అని కొనియాడారు. ఎంతోమంది పేదలు అనారోగ్యంతో బాధపడుతుంటే సీఎం రిలీఫ్ ఫండ్ రూ.8 కోట్లు తీసుకొచ్చిన ఘనత సునీల్ కుమార్‌దే అన్నారు. కోటలో సుమారు 5 కోట్ల నిధులతో అభివృద్ధి చేశారన్నారు. అలాంటి



అభివృద్ధి ప్రదాత సునీల్‌కుమార్ జన్మదినాన్ని నిరుపేదల మధ్య జరు పుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు మోహన్‌రెడ్డి, మధుయాదవ్, కోటేశ్వరరావు, షంషుద్దిన్, నాయబ్,నౌషాద్, గూడూరు కిరణ్,సన్నం శ్రీనివాసులు, పోలం బుజ్జమ్మ, సుహాసిని, మధు, మీజూరు మధుబాబు, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.






## కేశవరం మాజీ సర్పంచ్ మృతి



**కోట,జూన్3 ప్రభాతవార్త** కోట మండలం కేశవరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీరామ్ రమణమ్మ (75) బుధవారం మృతి చెందారు.ఆమె 2001 నుంచి 2006 వరకు కేశవరం గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా పని చేసిన కాలంలో అనేక అభివృద్ధి పనులను చేశారు. ఇంటికి వచ్చిన పేదలకు అన్నం పెట్టడం,వారికి తగు సాయం ఆమెకు పుట్టినింటి నుండి స్వాతహాగా వచ్చిన అలవాటుగా చెప్పవచ్చును. ఆమె మృతి పంచాయతీ ప్రజలకు తీరని లోటుని ప్రజలు ఆవేదన చెందారు. ఆమె మంచి పనులు వలనే 2013 పంచాయతీ ఎన్నిక ల్లో ఆమె కోడలు శ్రీరామ్ కృష్ణస్వామి కేశవరం సర్పంచ్‌గా గెలిచి పంచాయతీ అభివృద్ధికి కృషి చేశారని చెప్పావచ్చును. ఆమె మృతికి చిట్టేడు మాజీ సొసైటి చైర్మెన్, ఉలయకాయాల ప్రసాద్, ఆలయ చైర్మెన్ రఘురామయ్యలు రమణమ్మ బౌతికాయానికి శ్రద్దాంజలి ఘటించారు. గురుస్వామిని పరామర్శించారు.గురువారం రాఘవాపురంలో అంత్యక్రియలు జరుగుతాయని కుమారులు గురుస్వామి,సురేంద్రలు తెలిపారు.

## డాక్టర్ ప్రభాకర్ నాయుడుని కలిసిన మాలేపాటి



**కావలి, జూన్ 3 ప్రభాతవార్త** :ప్రజావైద్యులు, టిడిపి జీవితకాల సభుయలు, కావలి మాజీ మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుని కావలిలో బుధవారం మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీం ద్రనాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన యోగక్షే మాలను తెలుసుకొని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అ నంతరం డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాలేపాటి రవీం ద్రనాయుడుని శాలువాలతో సత్కరించడం జరిగింది. కావలి నియోజకవర్గ



టిడిపి మాజీ ఇన్‌చార్జ్ స్వర్గీయ మాలేపాటి సుబ్బారాయుడుస్మృతు లను గుర్తు చేసుకున్నారు.వీరివెంట టిడిపిసీనియర్ నాయకులు,జిల్లాతెలుగు రైతుఉపాధ్యక్షు లు బొట్లగుంటశ్రీ హరి నాయుడు ఉన్నారు

## రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మెన్ ఎండిలను కలిసిన మలిశెట్టి

**కావలి, జూన్ 3 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మెన్ తోట సుధీర్‌ని, ఎండి ఢిల్లీ రావుని బుధవారం కావలి ఏఎంసి మాజీ చైర్మెన్ టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై





డైరెక్టర్ మలిశెట్టి వెంకటేశ్వర్లు విజయవాడలోని వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది.

## దయనీయ స్థితుల్లో సాంఘీక సంక్షేమశాఖ వసతి గృహాలు

### -ఎటుచూసినా దుర్గధం,సౌకర్యాల లేమి
### - తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు
### - వసతి గృహాల పరిశీల అనంతరం గునుకుల వెల్లడి



**నెల్లూరు,జూన్3 ప్రభాతవార్త-విద్య** సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాలు అత్యంత దారుణ, దయనీయ స్థితిల్లో ఉన్నాయని, వీటిని వెంటనే మెరుగుపరచాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. వసతిగృహాల్లో ఉంటుంన్న విద్యార్థుల తల్లితండ్రుల కోరిక మేరకు ఆయన బుధవారం నగరంలోని స్థానిక కొండాయపాలెంగేట్ సెంటర్‌లోని సంక్షేమశాఖ వసతిగృహాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతాన్ని మొత్తం కలియ తిరిగారు. విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలు , ఆహారం క్వాలిటి, మంచినీటి వసతి తదితరఅంశాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్టల్‌లో సరైన సదుపాయాలు లేవని వెంటనే వాటిని మెరుకుపరుచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా గునుకుల మాటాడుతు విద్యార్థుల తల్లిదండ్రుల వినతి మేరకు ఇక్కడికి వారటం జరిగిందన్నారు. ఎటుచూసినా దుర్గంద బరితంగా, నేలపై మట్టి పేరుకుపోవటం, బాత్‌రూంలు శుభ్రంగా లేకపోవటం, గతమించామని, పారిశుద్ధ్యం సరిగా లేకపోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తమకు అర్ధమైందన్నారు. అలాగే సిబ్బంది కూడా విద్యార్థులను సరిగ్గా పట్టించుకోకపోవటం, మెనూ ప్రకారం వారికి భోజనాలు అందిచక పోవటం దారుణమన్నారు. వాటర్‌ప్లాంట్ ఉన్నప్పటికి పనిచేయకటంలేదని, శ్వాశ ఆడక మనిషి చనిపోకపోవటం ఎలా ఉంటుందో ఈ హాస్టల్స్‌లో ఉంటే తెలుసుకోవచ్చన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తాము హాస్టల్స్ బాగులేవని తెలిపిన వెంటనే ఓ రోజు అక్కడే ఉంటి వాటి పరితీరు పరిశీలించేందుకు ముందుకు వచ్చిందన్నారు. అలాగే నెల్లూరు రూరల్‌లోని హ్యాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి కూడా తమ పార్టీ తరపున ఈ హాస్టల్స్‌ను పరిశీలించి విద్యార్థులకు మంచి భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా మన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి తలిస్తేఈ ఎనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతాయని, ఆయన నియోజకవర్గంలో నెలలో ఒక్కరోజు ఇటువంటి హాస్టల్స్‌లో బస చేయ్యాలని తాముకూడా కోటంరెడ్డి వెంటే ఉంటామన్నారు. సుదూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి చదువుకునే పేద విద్యార్థుల కష్టాలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శరవణ, ప్రశాంత్‌గౌడ్, కుమార్, హేమచంద్ర యాదవ్., హరి, దివానం సురేష్, వర్షన్, కరణం రవి, కుప్పం శ్రీనివాసులు, మురళీ, ప్రభ, జనార్ధన్, శివ, సాయిబాబా, వెంకటేశ్వర్లు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈఎన్‌టీ వైద్యురాలు నజ్మాకు బంగారు పతకం

### ..పెదలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

రాపూరు, జూన్ 3, ప్రభాతవార్త రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ.ఎన్.టీ వైద్యురాలిగా అంకితభావంతో విదులు నిర్వహిస్తున్న డాక్టర్ నజ్మా విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంలో ఈఎన్‌టీ (చెవి,ముక్కు, గొంతు) విభాగంలో రాష్ట స్థాయిలో ప్రదమ ర్యాంకు సాధించి బంగారు పతకం అందుకుంది. 2023లో కర్నూలు మెడికల్ కళాశాలలో ఈఎన్‌టీ(చెవి,ముక్కు,గొంతు) విభాగంలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన డాక్టర్ నజ్మా ఎన్టీఆర్ విశ్వవిద్యా లయం 30వ స్నాతకోత్సవం సందర్బంగా ఈ బంగారు పతకాన్ని అందుకున్నారు. ఎంబీబిఎస్ నుండి పీజి విద్య పూర్తి చేసేంతవరకు ప్రతి పరిక్షలలో ఆమె బంగారు పతకమే లక్ష్యంగా చదివి అన్నుకున్న లక్ష్యాన్ని సాధించారు. డాక్టర్ నజ్మా డాక్టర్ మార్గాంటి వెంకటరామ చంద్రాచార్యులు మెమోరియల్ గోల్డ్ మెడల్‌ను యూనివర్శిటీ పరిక్షలలో రాష్ట వ్యాప్తంగా యంఎస్(ఈ.ఎన్.టీ)లో అత్యధిక మార్కు



లు సాధించి ఉత్తమ విద్యార్థిగా ఈ పతకాన్నిఅందుకున్నారు. డాక్టర్ టి.బి.జి. తిలక్ మెమోరియల్ గోల్డ్ మెడల్, రాష్ట వ్యాప్తంగా మొదటి ప్రయత్నంలోనే యంఎస్(ఈఎన్‌టీ)పరిక్షలలో నజ్మా ఉత్తిర్ణురాలైంది

.6వ ఏఓసి ప్రైజ్ ఎండో మెంట్ ఆఫ్ ఎ.ఓ.ఐలో రాష్ట వ్యాప్తంగా యంఎస్(ఈఎన్‌టీ) పరిక్షలలో ఉత్తమ విద్యార్థిగా నజ్మా నిలిచారు. డా.ఏ.ఎఫ్, డెస్మాండ్ ప్రైజ్‌ను రాష్ట వ్యాప్తంగా యం ఎస్(ఈఎన్‌టీ)లో ప్రతిభా వంతురాలిగా నిలిచినందుకు డాక్టర్ నజ్మాకు నాలుగు ప్రతిష్టాత్మక బంగారు పతకాలతో విశ్వవిద్యాయలం వారు సత్కరించారు. విధి నిర్వహణలో సైతం ఆసుపత్రికి వచ్చే పేదలతో ఆమె చిరునవ్వుతో పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకోని వారికి అవసరమైన వైద్యసేవలు అందిస్తూ మండలంలో మంచి వైద్యురాలిగా ప్రజల నుండి మన్ననలు పోందుతోంది.అటువంటి వైద్యు రాలికి నాలుగు బంగారు పతకాలు రావడం పట్లమండలంలోని పలువురు నాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

## 7 వవార్డులో నీటి సమస్య పరిష్కరించిన కమిషనర్‌కి ధన్యవాదాలు : కౌన్సిలర్ షేక్ షకిలా బేగం



**బుచ్చి జూన్ 3 ప్రభాతవార్త** ప్రస్తుతం ఎండతీవ్రత ఎన్నడులేని విధంగా ఉందని 7 వవార్డు కౌన్సిలర్ షేక్ షకిలాబేగంమంచి నీళ్ళు చాలా కీలకం 7 వవార్డు త్రాగునీరు సమస్య రావడంతో వెంటనే కమీషనర్ చిన్నబాబు దృష్టికి తీసుకొని వెళ్ళగానే సత్వరమే సమస్యను పరిష్కరించారు. అందుకు కమీషనర్‌కి ప్రత్యేక దన్యవాదాలు అని షకిలాబేగం తెలియజేశారు. వార్డులో సమస్యల పరిష్కరానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.

## గురువుల్లో టెట్ గుబులు

**కోట, జూన్ 3 ప్రభాతవార్త** గురువులకు టెట్ గుబులు పట్టుకుంది. సుప్రీం కోర్టు తీర్పుపై ఉపాధ్యాయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. సర్వీస్‌లో ఉన్న గురువులు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణత సాధించాల్సిందే అని సుప్రీం కోర్టు మరోమారు స్పష్టం చేసింది. గతంలో ఎప్పుడో ఉద్యోగం పొందిన సబ్జెక్టు టీచర్లు ఒక సబ్జెక్టును మాత్రమే కొన్నేళ్లుగా బోధిస్తున్నారు. ఇప్పుడు వారు టెట్ రాయాలంటే ఇతర సబ్జెక్టులు చదవాల్సి వస్తుంది. 2011కు ముందు నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ రాయాల్సి ఉంటుంది. ఉద్యోగ విరమణకు ఐదేళ్లకు పైగా సర్వీసు ఉన్న వారు కూడా తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. డీఎస్సీ ద్వారా ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులు ఏ హోదాలో ఉన్నారో దానికి సంబంధించిన టెట్ పేపర్ రాయాల్సి ఉంటుంది. ఎస్‌జిటిల నుంచి స్కూల్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందిన వారు వాటికి సంబంధించిన టెట్ పేపర్ రాస్తే సరిపోతోంది. సుప్రీం కోర్టు తాజా తీర్పు ప్రకారం 2028 ఆగస్టు 31వ తేదీలోపు టెట్ అర్హత సాధించాల్సి ఉంటుంది. సర్వీసులో ఉన్న వారు ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి కావడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో సుమారు ఆరువేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఏడాదికోసారి లేదా రెండుసార్లు టెట్ నిర్వహిస్తారా అనే విషయంపై త్వరలోనే ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది. కోట మండలంలో 143 మంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాయనున్నారు. గురువులు విద్యార్థుల్లా మారి టెట్ ఉత్తీర్ణతకు కసరత్తు చేయాల్సిన అవసరం ఏర్పడింది.

## స్వచ్ఛ పథం క్రమం తప్పకుండా చేపట్టాలి



**(కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త** :గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ఏర్పాటు చేసిన స్వచ్ఛపథం కార్యక్రమాన్ని ప్రతి బుధవారం తప్పనిసరిగా నిర్వహించేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో బుధవారం జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను, మీ ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు చెత్తను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, మేస్త్రి తిరుపతయ్య, సిబ్బంది ఉన్నారు.